నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

బుధవారం 25 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 25, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12


నర్సపురంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఆర్థిక,వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు

# అండగా నిలుద్దాం

**సీఎం కేసీఆర్‌కు అండగా నిలుద్దామని** ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని 2వవార్డు నర్సపురం, 3వవార్డు రంగధాంపల్లి, సిద్దిపేట అర్బన్ మండలం ఎస్‌సాన్‌పల్లిలో సోమవారం దసరా ఉత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు. హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసీఆర్ లేనిదే తెలంగాణ లేదన్నారు. సిద్దిపేటకు ట్యాగ్ లైన్ అయిన జిల్లా ఏర్పాటు, గోదావరి జలాలు, రైలును తెచ్చుకున్నామని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో సిద్దిపేట నుంచి తిరుపతి, బెంగళూరుకు రైలు సౌకర్యం ప్రారంభించనున్నట్లు తెలిపారు. సిద్దిపేటను రిజర్వాయర్ల ఖిల్లాగా, విద్యా క్షేత్రంగా మార్చుకున్నామని చెప్పారు. అందరి ఆశీస్సులతో దశాబ్దాల కలలను నిజం చేసుకున్నామన్నారు.

– సిద్దిపేట, అక్టోబర్ 24

- ముఖ్యమంత్రి కేసీఆర్ లేనిది తెలంగాణ లేదు
- కేసీఆర్‌కు ప్రజలు మద్దతు ప్రకటించాలి
- చెడుపై విజయం సాధించడమే విజయదశమి
- విద్యా క్షేత్రంగా సిద్దిపేటను తీర్చిదిద్దుకున్నాం
- ఆర్థిక,వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- దసరా వేడుకల్లో పాల్గొన్న మంత్రి
- పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు

8


రంగధాంపల్లిలో దసరా ఉత్సవాలకు హాజరైన అశేష జనం


నారాయణఖేడ్‌లో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

# పాలపిట్ట సాక్షిగా..

## సీఎం కేసీఆర్, బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- నారాయణఖేడ్ ప్రజలు, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించిన మంత్రి హరీశ్‌రావు
- సీఎం కేసీఆర్‌ది పనితనమే తప్ప.... పగతనం కాదు
- బసవేశ్వర ఎత్తిపోతల పూర్తి కావాలంటే బీఆర్ఎస్ గెలవాలి
- బీఆర్ఎస్ ఎవరికీ బీటీం కాదు.. తెలంగాణ ప్రజల టీం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకూ వివరించాలి
- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- 30న నారాయణఖేడ్‌లో సీఎం కేసీఆర్ సభను దిగ్విజయం చేయాలి
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- నారాయణఖేడ్‌లో అలయ్‌బలయ్‌లో పాల్గొన్న మంత్రి



సెంటర్ స్ప్రెడ్‌లో..


సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో కార్యక్రమానికి హాజరైన ప్రజలు, కార్యకర్తలు

**దసరా పండుగ రోజు పాలపిట్టను చూసే ఆచారం మనదని,** పాలపిట్ట సాక్షిగా సీఎం కేసీఆర్, బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రజలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్‌ది ఎప్పుడూ ప్రజల కోసం ఆరాటమే కానీ మరో ఆలోచన లేదన్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లోని రెహమాన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన అలయ్ బలయ్‌లో స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ చొరవతోనే నారాయణఖేడ్ దశదిశ మారి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని తెలంగాణ ప్రజలకు సూచించారు. కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి పెనంలోంచి పొయ్యిలో పడ్డారని చెప్పారు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే ఇప్పుడు కొనసాగుతున్న పారదర్శక పథకాలన్నీ మళ్లీ పైరవీకార్ల చేతుల్లోకి పోతాయన్నారు. ఏబీవీపీ మొదలుకుని తెలుగుదేశం ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నారని, కుర్చీ కోసం ఎన్ని పార్టీలైనా మారే వ్యక్తి రేవంత్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల టీం అని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు.

– నారాయణఖేడ్, అక్టోబర్ 24

- మిరుదొడ్డి, దుబ్బాక మండలాల్లో బీజేపీకి షాక్

# చేరికల జోష్

8

- దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- అభివృద్ధిని చూసి గులాబీ పార్టీలో చేరినట్లు ప్రకటన


మిరుదొడ్డి: బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ కిసాన్‌మోర్చా ఉమ్మడి జిల్లా కన్వీనర్ సత్తు రాజిరెడ్డికి గులాబీ కండువా కప్పుతున్న దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

# సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం

3

- మద్దతు ప్రకటించిన ప్రజ్ఞాపూర్ గ్రామ ముస్లింలు
- గజ్వేల్‌లో ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డికి అందజేత